ఏరియా వైద్యశాలలో బదిలీలను నిలిపివేయాలి

ఐటీడీఏ పీవో రాహుల్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భద్రాచలం, జూలై 16: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని, తక్షణమే బదిలీలను నిలిపివేయాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఐటీడీఏ పీవో బీ రాహుల్‌కి వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రికి ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రోగులు ప్రతినిత్యం వందలాది మంది వచ్చి వైద్య చికిత్సలు చేయించుకొని వెళ్తుంటారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేస్తే రోగులు ఇబ్బందులు పడతారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో గడ్డం స్వామి, ఎంబీ నర్సారెడ్డి, బండారు శరత్ పాల్గొన్నారు.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

భద్రాచలం, జూలై 16: జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని,భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. దోమల వలన డెంగీ, వైరల్ ఫీవర్లు వస్తున్నాయని అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో కూడా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనిష్యే, కొక్కిరేణి అశోక్‌కుమార్, కంభంమెట్టు శ్రీనివాస్, సాగర్, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ జీవో మార్గదర్శకాలను మార్చాలి: మానె రామకృష్ణ

మానె రామకృష్ణ

భద్రాచలం, జూలై 16: ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణ మాఫీ జీవో మార్గదర్శకాలను మార్చాలని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మానె రామకృష్ణ అన్నారు. మంగళవారం భద్రాచలంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో ఏకకాలంలో రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తానని చెప్పి, ఇప్పుడు తెల్ల రేషన్‌కార్డు, 5ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే ఒకే బ్యాంక్ దగ్గర అప్పు అంటూ రైతులను గందరగోళంలోకి నెట్టారని విమర్శించారు. ఆగస్టు 15 లోగా రైతులందరికి రుణ విముక్తులను చేస్తామని చెప్పి, ఇపుడు ఇలా కొర్రీలు పెట్టడం దారుణమన్నారు. ఎటువంటి మార్గదర్శకాలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని, లేని పక్షంలో రైతులందరిని ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, జూలై 16: భద్రాద్రి దివ్యక్షేత్రంలో మంగళవారం సీతారాములకు నిత్య కల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపారు. తెల్లవారుజామమున స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలి హరణం, నిత్య పూజలను నిర్వహించారు.

తండ్రికి తలకొరివి పెట్టిన పెంచిన కూతురు

తలకొరివి పెడుతున్న కూతురు

చర్ల, జూలై 16: ఆస్తులకోసమే తప్ప ఆప్యాతానురాగాలను మరిచి తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో కన్నకూతురు కాకపోయినా పెంచిపెద్దచేసిన తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న ఘటన చర్లలో జరిగింది. మండలంలోని విజయాకాలనీకి చెందిన పింగాల సన్యాసి (55) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. పిల్లలులేని సన్యాసి చెల్లెలు నీలం లక్ష్మి కూతురు మానసను పెంచుకున్నాడు. సన్యాసి మృతిచెందడంతో పెంచి పెద్దచేసిన తండ్రి (మేనమామ)మానస తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంది.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం** బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **పాండవుల మమత** W/o **పాండవుల రమేష్, వయస్సు:** 26సం॥లు, **నివాసం** : ఇ.నెం. 1-16/2, టేకుల చెరువు గ్రామం, బూర్గంపహాడ్ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు,కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ శివారు టేకులచెరువు గ్రామపంచాయితీకి చెందిన ఇంటి నెంబరు : 1-16/2, ఖాళీ స్థల విస్తీర్ణము : 242.00 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. : 130/2024**, ఆర్‌సిసి కట్టుబడి విస్తీర్ణము :447.68 చ॥అ॥ ఎసిసి L & B 6X4=24 చ॥అడుగుల దానికి సరిహద్దులు:**తూర్పు:** ఇంటర్నల్ రోడ్ (35'-03"), **పడమర :** పాండవుల మల్లయ్య ఇంటి స్థలం (34'-06"),**ఉత్తరం**: పాండవుల ఉపేందర్ గారి ఖాళీ స్థలం (62'-05"), **దక్షిణము** : పాండవుల ఉపేందర్ గారి ఖాళీ స్థలం (62'-05").
పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉచిత వైద్యశిబిరం

ఇల్లెందు రూరల్, జూలై 16: మండలంలోని మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురం గ్రామంలో మంగళవారం వైద్యశిబిరారం ఏర్పాటు చే శారు. కొమరారం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ లోహిత రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.

ఆయుర్వేద వైద్యశిబిరం

మణుగూరు టౌన్, జూలై 16: మండలంలోని కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు ప్రారంభించారు. రోగులకు వైద్యులు పావని, వెంకటలక్ష్మి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం** బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ఇమ్మరెడ్డి మధుసూధన్ రెడ్డి** S/o (Late) **రాంరెడ్డి, వయస్సు:** 38సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం:**ఇ.నెం.3-11, రాంచంద్రాపురం గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు,తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా బూర్గంపహాడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, రాచంచంద్రాపురం గ్రామపంచాయితీ పరిధిలోని చేరిన రామచంద్రాపురం రెవన్యూ గ్రామం యందు నేను నీవు దఖలు పర్చిన ఇంటి నెంబరు 8-11 (part), సంబంధించిన సిమెంట్ రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం 1210 చ॥గ॥/1011.70 చ॥మీ॥,**డాక్యుమెంట్ నెం. : 127/2024**, ACC Sheet House Plinth Area 336.00 Sq.Fts సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు:** మోగిల్ల వీరా రెడ్డి మరియు మిట్టకంటి వీరమల్లారెడ్డి గార్ల ఇల్లు, **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : నా స్వంత ఇల్లు (ఇమ్మరెడ్డి అలివేలు), **దక్షిణము** : ఇమ్మరెడ్డి లక్ష్మిరెడ్డి గారి స్థలం.
పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అంగన్‌వాడీల్లో చిన్నారులను చేర్పించాలి

రామవరం: మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, అశ్వారావుపేట రూరల్: అంగన్‌వాడీ బాటను ప్రారంభిస్తున్న సీడీపీవో, ఇల్లెందు రూరల్‌లో..

రామవరం, జూలై 16: అంగన్‌వాడీల్లో చిన్నారులను చేర్పించాలనివారి మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 6వ వార్డులో 'అమ్మమాట అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో మొక్కలు నాటారు. టీచర్లు రాధిక, నాగమణి, హెల్పర్లు సరిత, నిర్మల, సుజాత, ఆర్‌పీ శిరీష పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో ...

అశ్వారావుపేట రూరల్, జూలై 16: మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని సీడీపీవో రోజారాణి ప్రారంభించారు. జమ్మిగూడెం సెక్టార్‌లో అచ్యుతాపురం గ్రామంలోని 1,2 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

29వ వార్డులో...

కొత్తగూడెం అర్బన్, జూలై 16: మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, ప్రీ స్కూల్ గురించి వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, టీచర్ విజయలక్ష్మి, ఆయాలు సంతోషి, ఖాజాబేగం, వార్డు ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని 30వ వార్డు కౌన్సిలర్ నేరెల్ల సమైక్య అన్నారు. 30వ వార్డు మధురబస్తీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ సీత, నేరెళ్ల శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, సుధారాణి, పూలమ్మ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్‌లో..

మణుగూరు టౌన్, జూలై 16: మణుగూరు ప్రాజెక్ట్ పరిధిలోని మణుగూరు-1, 4 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు సాంబాయిగూడెం కేంద్రాల్లో మంగళవారం అంగన్‌వాడీ బడిబాట న్విహించారు. అంగన్‌వాడీ టీచర్లు సుజాత, మల్లీశ్వరి గ్రామాల్లో పర్యటించి అంగన్‌వాడీ స్కూల్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా సావిత్రి, ఏఎన్ఎం రమాదేవి, ఆశా వర్కర్ పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జూలై 16: ప్రైవేట్ స్కూల్ వద్దు.. అంగన్‌వాడీ బడులే ముద్దు అని అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం మండలంలోని రొంపేడు స్కూల్ సెక్టార్‌లో ప్రదర్శన నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ కొమరమ్మ, పంచాయతీ సెక్రటరీ అన్వేష్, టీచర్ రమేష్, వెంకటమ్మ, హైమావతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఫిర్యాదు

ఇల్లెందు రూరల్, జూలై 16: ఫారెస్టు అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ రైతులు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎదుట విన్నవించారు. గురువారం మండలంలోని వీరాపురం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రైతులు సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే అటవీశాఖాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీలు పూనెం సురేందర్, బానోత్ రాజు, సనప సోమేశ్, నాయకులు కాకటి భార్గవ్, బానోత్ రాంబాబు, బండి ఆనంద్, ప్రవీణ్, రమేష్, బాబా ఖాన్ పాల్గొన్నారు.

22న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

దుమ్ముగూడెం, జూలై 16: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22వ తేదీన జరిగే తహసీల్దార్ కార్యాలయం ముట్టడి, ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, ప్రజాపంథా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు దాసరి సాయన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. చిన్నారు లగూడెం కన్నయ్య ఇంటివద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. సున్నం వీరభద్రం, కల్లూరు శంకర్, అర్జున్, కన్నయ్య, రామశక్తి, శాంతమ్మ పాల్గొన్నారు.

పాములు - పర్యావరణంపై అవగాహన

పాల్వంచ, జూలై 16: వరల్డ్ స్నేక్స్ డే సందర్భంగా 'పాములు – పర్యావరణం' అనే విషయంపై ప్రాణధార స్నేక్ రెస్క్యూ కో ఆర్డినేటర్ జిమ్ సంతోష్ పాల్వంచ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిలా డిగ్రీ కాలేజీలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చండ్రుగొండ: రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు ప్రియాంక

చండ్రుగొండ, జూలై 16: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ఆసుపత్రి వైద్యురాలు ప్రియాంక అన్నారు. మంగళవారం రామక్కబంజరలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులు అందజేశారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి మురుగునీటి నిల్వలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మొద్దులమాడలో వైద్యశిబిరం

అశ్వారావుపేట రూరల్, జూలై 16: వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలోని మొద్దులమాడ గిరిజన గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అశ్వారావుపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాస్,రవి, సత్యనారాయణ, ఏఎన్ఎం చెల్లమ్మ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించిన వైద్యం చేయొద్దు

గ్రామీణ వైద్యులతో మాట్లాడుతున్న డాక్టర్ లోహిత

ఇల్లెందు రూరల్, జూలై 16: గ్రామీణ వైద్యులు పరిమితికి మించిన వైద్యం చేయవద్దని కొమరారం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ లోహిత అన్నారు. మంగళవారం మండలంలోని మాణిక్యారం, కొమరారం, మర్రిగూడెం, బొంబాయితండా, పోచారం, ఎల్లాపురం గ్రామాలకు చెందిన ఆర్ఎంపీలతో సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైద్యురాలు ప్రియాంక, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

అనాటి గురువులతో పూర్వ విద్యార్థినులు

కొత్తగూడెం అర్బన్, జూలై 16: పట్టణంలోని శ్రీరామచంద్ర బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థినులు పాతికేళ్ల తర్వాత కొత్తగూడెంలో కలుసుకున్నారు. 1997-98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థినులు అందరూ కొత్తగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కలిశారు. నాడు విద్య నేర్పిన గురువులకు ఈ సందర్భంగా వారు పాదపూజ చేసి గౌరవించుకున్నారు. కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థినులు పాల్గొన్నారు.

మండలంలో మొహర్రం వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, జూలై 16: మండల వ్యాప్తంగా గ్రామాల్లో మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం గ్రామాల్లో పీరీలను ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అగ్ని గుండంలో నడిచి తమ భక్తిని చాటుకున్నారు. పీరీలకు పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.

సీతానగర్ కాలనీలో సీత్లా వేడుకలు

పాల్వంచ, జూలై 16: మున్సిపాలిటీ పరిధిలోని సీతానగర్ కాలనీలో మంగళవారం సీత్లా పండుగ వేడుకలు నిర్వహించారు. సీతానగర్ కాలనీ వాసులు పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో గుగులోత్ శంకర్, మాలోత్ కృష్ణ, కేలోత్ ప్రేమ్‌కుమార్, ఆంగోత్ రమేష్, వెంకన్న, మోతిలాల్, కాంతారావు, గుగులోత్ వంశీ పాల్గొన్నారు.

పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

పర్ణశాల, జూలై 16: మండలంలోని పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలో ఉన్న గ్రామాల్లో వారం రోజులుగా సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. పర్ణశాల పీహెచ్‌సీ డాక్టర్ రేణుకా రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో, నాలుగు సబ్ సెంటర్ల పరిధిలోని 35 హ్యాబిటేషన్లలో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారు. ప్రతీ ఒక్కరినీ పరీక్షించి జ్వర పీడితులకు రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జూలూరుపాడు, జూలై 16: మండలంలో ఎక్కువగా పాముకాటు, పురుగుమందుల బారిన పడుతున్న వారి సంఖ్య అధికంగా ఉన్నందున 108 వాహన సిబ్బంది అప్రమత్తంగా ఉండి సకాలంలో ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాలని ఎమర్జెన్సీ మెడికల్ జిల్లా ఎగ్జిక్యూటీవ్ అధికారి పాలేటి ప్రణయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని 108, 102వాహనాలను మంగళవారం ఆయన పరిశీలించారు. వాహనాల్లో ఉన్న మందులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. 108 ఈఎంటీ రవి, ఫైలెట్ శ్రీనివాస్ ఉన్నారు.

డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

పాల్వంచ, జూలై 16: పాల్వంచ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. మంగళవారం శివనగర్, గట్టాయిగూడెం ప్రాంతాలకు చెందిన కేటీపీఎస్ కార్మికులతో మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామిని కలిసి డ్రైనేజీల విషయమై మాట్లాడారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మున్సిపల్ డీఈ మురళి, కార్మికులు పాల్గొన్నారు.

పట్టణంలో వరల్డ్ స్నేక్ డే..

కొత్తగూడెం అర్బన్, జూలై 16: వరల్డ్ స్నేక్ డే సందర్భంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌పార్కు, ప్రగతి మైదాన్‌లో వాకర్లు, క్రీడాకారులకు పాములకు సంబంధించిన విషయాలపై ప్రాణధార స్నేక్ రెస్క్యూ కో ఆర్డినేటర్, జిమ్ సంతోష్ అవగాహన కల్పించారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మహిళా కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాములు, పర్యావరణం అవగాహన కార్యక్రమంలో విద్యార్థినులకు పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధా, అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఖజానాకు గండి కొడితే ఉపేక్షించేది లేదు

కొత్తగూడెం టౌన్, జూలై 16: మున్సిపాలిటీలో ఇటీవల అనేక రకాలుగా నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, మున్సిపల్ ఖజానాకు గండి కొడితే ఉపేక్షించేదిలేదని కాంగ్రెస్ నేత జేబీ శౌరి హెచ్చరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యాచందనను కలిసి వినతిపత్రాన్ని అందించారు. దీనిపై పూర్తి విచారణ చేయాలని కోరారు. కూసపాటి శ్రీనివాస్, గడ్డం రాజశేఖర్, అజ్మీరా సురేష్ నాయక్, భూపతి అశోక్, ఎలకపల్లి లక్ష్మయ్య, తుంపురి శివ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

కొత్తగూడెం టౌన్, జూలై 16: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను బడిబాట పట్టించాలని కూలీలైన్ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం వార్డు పరిధిలోని కూలీలైన్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్ వాడీల్లో చేర్పించాలని అన్నారు. టీచర్ ప్రసన్న, లక్ష్మి, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

జూలూరుపాడు, జూలై 16: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం అదానీ, అంబానీలకు ప్రయోజనం చేకూరేలా చట్టాలను తయారు చేస్తూ సామాన్యులపై భారం మోపుతున్నారని విమర్శించారు. గుండుపిన్ని వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, వల్లమల సామేలు, గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్, బుడెన్ పాషా, బాపట్ల పూర్ణచందర్‌రావు, వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

మోటర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

టేకులపల్లి, జూలై 16: మోటర్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 21న జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నూనేశ్వరరావు, అంజయ్య, జగన్, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, మధు, చంటి, సురేందర్, రాజు, సందీప్ పాల్గొన్నారు.

పాఠశాల, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

భద్రాచలం, జూలై 16: ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని భద్రాచలం ఆర్డీవోకు అఖిల భారత విద్యార్థుల సంఘం జిల్లా కన్వీనర్ గణేశ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. గణేష్ మాట్లాడుతూ మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగు లాభదాయకం

ఆళ్ళపల్లి, జూలై 16: పామాయిల్ సాగు లాభదాయకంగా ఉంటుందని ఖమ్మం జిల్లా వ్యవసాయ డివిజనల్ అధికారి ఆకుల బాలకృష్ణ అన్నారు. మంగళవారం మండలం